నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

సైదాబాద్, జనవరి 17: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ సబ్ డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు ఆస్మాన్‌ఘడ్ డీఈఈ హనుమంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ రజానగర్, 11కేవీ కుమ్మర్ వాడీ ఫీడర్ల పరిధిలో ఉదయం 9 నుంచి 11గంటల వరకు, 11కేవీ అరుందతి కాలనీ, 11కేవీ హబీబ్‌నగర్, 11కేవీ ఫతేషానగర్ ఫీడర్ల పరిధిలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11కేవీ జోరాభీ దర్గా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11కేవీ యశ్రఫ్ నగర్ ఫీడర్ పరిధిలో సాయంత్రం 4 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీని మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అందుగుల సత్యనారాయణ. మదన్‌పాల్‌రెడ్డి, సతీశ్‌కుమార్, శ్రీధర్.

– కందుకూరు, జనవరి 17

అభివృద్ధి పనులాయె.. అవస్థలు తప్పవాయె..!

దుమ్ము లేపుతున్న జాతీయ రహదారి

- రోడ్డు విస్తరణ కోసం తవ్వకాలు..
- కంకర తేలిన రోడ్లపై ప్రయాణం
- ప్రత్యమ్నాయం చూపని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
- సమస్య పరిష్కరించాలని వేడుకోలు

వనస్థలిపురం మహావీర్ హరిణ వనస్థలి నుంచి హయత్‌నగర్ వెళ్లే దారిలో దుమ్ము లేచి ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

ఎల్బీనగర్, జనవరి 17: జాతీయ రహదారిపై దుమ్ములేస్తోంది. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే జాతీయ రహదారిపై రోడ్డు విస్తరణలో భాగంగా చేపడుతున్న పనుల నేపథ్యంలో జాతీయ రహదారిపై ప్రయాణం ప్రాణసంకటంగా మారుతోంది. ఓ వైపు రోడ్డు విస్తరణ కోసం చేస్తున్న తవ్వకాలతో రోడ్డుపై దుమ్ము లేస్తూండగా మరోవైపు రోడ్డు తవ్విన నేపథ్యంలో కంకరరాళ్లు తేలి వాహనాల ప్రయాణించేందుకు తీవ్ర ఇక్కట్లు కలుగుతున్నాయి. రోడ్డు విస్తరణ చేస్తున్న సమయంలో రోడ్డు తవ్వకాలు చేస్తున్న ప్రాంతం పక్కన ప్రత్యామ్నయంగా రోడ్డును వేసి ఆ దారిలో వాహనాలను మళ్లించాలి. అయితే ప్రస్తుతం జాతీయ రహదారిపై వనస్థలిపురం హరిణ వనస్థలి నుంచి హయత్‌నగర్ వరకు వెళ్లే మార్గంలో ప్రస్తుతం రోడ్డు విస్తరణ కోసం తవ్వకాలు చేయగా కంకర రోడ్డుపైనే అడుగడుగుకూ ఉండటంతో వాహనాల్లో ప్రయాణించడం కష్టంగా మారింది. ప్రధానంగా ద్విచక్ర వాహనదారులకు ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. కొందరు ద్విచక్ర వాహనదారులు కింద పడిపోతున్నారు. అంతేకాక దుమ్ము లేచి ముందు వాహనాలు సైతం కూడా కనిపించని పరిస్థితిలోకి చేరుతుండటంతో దుమ్ము రోడ్డులో ప్రయాణం సంకటంగా మారుతోంది. అధికారులు ఇప్పటికైనా స్పందించి సదరు అధికారులు రోడ్డు విస్తరణ పనులను చేపట్టడంతో పాటు వాహనదారులు వెళ్లేలా ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

రోడ్డుపై దుమ్ముతో ఇబ్బందులు పడుతున్నాం

జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టడం మంచి పరిణామం. అయితే వనస్థలిపురం హరిణ వనస్థలి నుంచి హయత్‌నగర్ వెళ్లే మార్గంలో రోడ్డుపై తవ్విన నేపథ్యంలో కంకర రోడ్డుపైనే ఉండటం, వాహనాలు వెళ్లే దారి మొత్తం దుమ్ము లేచి ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ విషయంలో సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

– మెండు వెంకట్‌రెడ్డి, స్థానికుడు

వనస్థలిపురం గణేశ్ టెంపుల్‌లో సుందరకాండ హోమం నిర్వహిస్తున్న దృశ్యం

సుందరాకాండ హోమం

వనస్థలిపురం, జనవరి 17: వనస్థలిపురం శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో సుందరాకాండ పారాయణ హోమం వైభవంగా జరుగుతోంది. బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈనెల 22వరకు హోమం జరుగుతుందని దేవస్థాన కమిటీ తెలిపింది. అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠ జరిగే వరకు కొనసాగుతాయన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశారు. ప్రతి ఒక్కరూ హాజరై స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బి.అశోక్‌కుమార్‌గౌడ్, వైస్ చైర్మన్ మిట్టా రామ్మోహన్, కంచి కృష్ణ మోహన్, ప్రధాన కార్యదర్శి వి.ప్రభాకర్, కోశాధికారి లక్ష్మారావు, బాలేశ్వర్, సురేశ్, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

22న శ్రీరామ చంద్రుల పాదుకాపట్టాభిషేకం

సైదాబాద్, జనవరి 17: సైదాబాద్ లక్ష్మి నగర్ కాలనీలోని వేంకటేశ్వరాలయంలో 22వ తేదీన శ్రీరామ చంద్రుల పాదుకాపట్టాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ వైఎస్ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో బాలరాముడిని ప్రతిష్ఠిస్తున్న అమృతఘడియల్లో వేంకటేశ్వరస్వామి ఆలయంలోని సీతా రామచంద్రుల సమక్షంలో అంగ రంగ వైభవంగా పాదుక పట్టాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదే విధంగా రామ జపం, రామ భజనలు సంగీత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరిసరా కాలనీవాసులు, భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొనే భక్తులు తమ పేర్లను ఈనెల 21వరకు 98495 69626, 98497 57708కు ఫోన్‌చేసి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

మేడ్చల్, జనవరి 17 : మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్‌లో మెడిసిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ వంగేటి లావణ్యహన్మంత్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వైద్య నిపుణులు ప్రజలకు బీపీ, షుగర్‌తో పాటు చెవి, ముక్కు, గొంతు, కణితులు, థైరాయిడ్, కాళ్లు, కీళ్ల నొప్పులు, చర్మ సమస్యలకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మొత్తం 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 35 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. కార్యక్రమంలో డాక్టర్లు ప్రణవ్, మృణాళిని, అవంతిక, విజ్ఞావాసిరెడ్డి, మార్కెట్ ఇన్‌చార్జి కుమారస్వామి, నాగార్జున, శ్రీకాంత్, లక్ష్మీకళ, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ధనుర్మాస పూజలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 17 : స్వయంభువుగా వెలసి భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధిగాంచిన ఎదులాబాద్ గోదా సమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ధనుర్మాస వ్రత పూజలు బుధవారం ముగిశాయి. మండలంలో ఎదులాబాద్‌లోని గోదాసమేత శ్రీమన్నారు రంగనాయకస్వామి ఆలయంలో ధనుర్మాస వ్రత పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ముగింపు సందర్భంగా మంగళవారం రాత్రి అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి పల్లకిలో ఊరేగించారు. కల్యాణ మండపంలో అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల జై శ్రీమన్నారాయణ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమ్రోగింది. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు టీపీ లక్ష్మణాచార్యులు, గోవిందాచార్యులు, శేషాచార్యులు, రాజకోపాలచార్యులు, సేనామాచార్యులు, ఆదిత్యాచార్యులు, శ్రీవాస్తవాచార్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేరాల అదుపునకు కృషి చేస్తున్నాం..

సమావేశంలో మాట్లాడుతున్న మల్కాజిగిరి జోన్ డీసీపీ, ఐపీఎస్ పీవీ పద్మజ

చర్లపల్లి, జనవరి 17 : మల్కాజిగిరి జోన్ పరిధిలో నేరాలు అదుపునకు కృషి చేస్తున్నామని జోన్ డీసీపీ, ఐపీఎస్ పీవీ పద్మజ పేర్కొన్నారు. ఏఎస్ రావునగర్ డివిజన్ అణుపురం కమ్యూనిటీ హాల్‌లో మల్కాజిగిరి జోన్, కుషాయిగూడ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీ సంక్షేమ సంఘాల భాగస్వామ్యంతో నేరాలు అదుపు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కాలనీల్లో అనుమానిత వ్యక్తులు, వస్తువుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రార్థన మందిరాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని, మహిళలు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. డ్రగ్స్, గంజాయికి యువత బానిస కాకుండా చూడాలన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానితులను విచారించాలన్నారు. పోలీస్ సిబ్బంది సూచనలకనుగుణంగా పనిచేయాలని పేర్కొన్నారు.

అనంతరం ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, కుషాయిగూడ డివిజన్ ఏసీపీ రవీందర్, ఎస్ఓటీ ఏసీపీ వాసు ప్రసంగించి పీస్ కమిటీ సభ్యుల సూచనలను తెలుసుకున్నారు. సమావేశంలో కుషాయిగూడ, చర్లపల్లి, జవహర్‌నగర్, నేరేడ్‌మెట్, కీసర పోలీస్‌స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు సాయి ప్రకాశ్, మల్లి కార్జున్‌రెడ్డి, సీతారాం, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి సమస్యలు వివరిస్తున్న నాయకులు

సకాలంలో సరుకులు పంపిణీ

కందుకూరు, జనవరి 17 : పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీకి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు మాజీ జడ్పీటీసీ ఏనుగు జంగారెడ్డి బుధవారం మంత్రిని కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు ఇబ్బందులు పడకుండా సకాలంలో ఉచితంగా బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు అందించడానికి కృషి చేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కమిటీ మెంబర్ ఏనుగు జంగారెడ్డి, నాయకులు అందుగుల సత్యనారాయణ, మదన్‌పాల్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, జగదీశ్, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి

సహదేవ్ యాదవ్‌కు పరీక్షలు చేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా తదితరులు

మాదన్నపేట, జనవరి 17: ఉచిత ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ కార్పొరేటర్ సహదేవ్ యాదవ్ తెలిపారు. బుధవారం యూపీహెచ్‌సీ యాకుత్‌పుర –2 ఆధ్వర్యంలో మాదన్నపేటలో నిర్వహించిన ఉచిత శిబిరంలో పరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచితంగా మందులు అందజేశారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆయేషా, నాయకులు సంరెడ్డి సురేందర్ రెడ్డి, నిరంజన్ యాదవ్, వెంకట్‌రెడ్డి, తంగెళ్ల సుధీర్, పుప్పాల శ్రీనాథ్, ఉగాది మహేశ్, యోగి, మోహన్‌కృష్ణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



అజ్మీర్ షరీఫ్‌లో పవిత్ర చాదర్‌ను బీఆర్ఎస్ నేతలు సమర్పించారు. బీఆర్ఎస్ పార్టీ మలక్‌పేట నియోజకవర్గం మాజీ ఇన్‌చార్జి ఆజం అలీ నేతృత్వంలో మైనార్టీ నేతలు అజ్మీర్ షరీఫ్‌కు బయలుదేరారు. – చాదర్‌ఘాట్, జనవరి 17

వెంకటేశ్ (13)

బాలుడు అదృశ్యం..

చాదర్‌ఘాట్, జనవరి 17: బాలుడు అదృశ్యమైన ఘటన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆజంపురా డివిజన్‌లోని చెన్నయ్యతోట ప్రాంతానికి చెందిన కుంటా వెంకటేశ్(13) ఈనెల 4న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో వెంకటేశ్ తండ్రి శేఖర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 88869 51982, 70758 52824కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

రామంతాపూర్, జనవరి 17 : చిలుకానగర్‌లో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ బుధవారం జోనల్ కమిషనర్ పంకజకు వినతిపత్రం అందజేశారు. ఇంద్రానగర్, చిలుకానగర్ మసీదు వద్ద కుమారి కుంట, న్యూ రామ్‌నగర్‌లో సీసీ రోడ్లకు, బీరప్పగడ్డ వద్ద లైబ్రరీ వెనుకాల కమ్యూనిటీ హాల్ పెండింగ్ పనుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.

అండగా ఉంటాం

కీసర, జనవరి 17: నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించి అండగా ఉంటామని మండల బీఆర్ఎస్ నేతలు నాయకపు వెంకటేశ్ ముదిరాజ్, బెలిదే రమేశ్‌గుప్తా అన్నారు. కీసరలో దాసరి మహేశ్ యాదవ్ ఆనారోగ్యంతో మృతిచెందాడు. బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించిన వెంకటేశ్ ముదిరాజ్ రూ.10 వేలు, బెలిదే రమేశ్‌గుప్తా రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీసరలో ఎవరు మృతి చెందినా వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు.

ఈ రోడ్డు సంగతి ఇంతేనా..

- ఏడాది గడుస్తున్నా.. కొలిక్కిరాని సమస్య
- అధ్వాన రోడ్డుతో అవస్థలు
- రోడ్డు వేయాలని వేడుకోలు

బడంగ్‌పేట, జనవరి 17: అధ్వానమైన రోడ్లతో అవస్థలు పడుతున్నా ఎవరూ పట్టిం

త్వరలో పనులు పూర్తి చేసేలా..

కాలనీ రోడ్డు అధ్వానంగా ఉందని కాలనీవాసులు పలుమార్లు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు రూ.5లక్షలు మంజూరు చేయించా.. టెండర్ ప్రిక్రియ కూడా పూర్తి చేశాం. టెండర్ వేసి ఆరు నెలలు గడుస్తున్నా.. కాంట్రాక్టర్ పనులు చేయడం లేదని ఏఈకి పలుమార్లు సమాచారం ఇచ్చాం. త్వరగా రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చాం.

– పెండ్యాల నర్సింహ, కార్పొరేటర్

మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమాల హిల్ రోడ్డు నం.13లో రోడ్డు దుస్థితి

చుకోవడం లేదని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై గుంతలు.. చెత్తా చెదారంతో పాటు పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్న ఈరోడ్డు మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమలహిల్స్ కాలనీ రోడ్డు నం.13లోనిది. రాత్రి సమయాల్లో రోడ్లపై ప్రయాణించే పరిస్థితి లేదని.. నడవడానికి కూడా నరకయాతంగా మారిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్య పరిష్కరించాలని కార్పొరేటర్ పెండ్యాల నర్సింహకు, అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేయగా.. రూ.5లక్షలు మంజూరు చేశారు. నిధులు మంజూరు చేసి ఏడాది గుడుస్తున్నా.. పనులు ప్రారంభించకపోవడంపై కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.

విజేతలకు బహుమతులు

కందుకూరు, జనవరి 17 : రాచులూరు గ్రామంలో ఆర్‌పీఎల్ క్రికెట్ క్రీడలను నిర్వహించారు. పోటాపోటీగా జరిగిన క్రీడల్లో బేతు రాంరెడ్డి టీం రన్నర్‌గా నిలిచింది. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, నిర్వాహకులు జ్ఞాపికతో పాటు షీల్డ్‌లను క్రీడాకారులకు అందజేశారు.

బ్యాంక్‌కాలనీలో శ్రీరాం సప్తాహం

సైదాబాద్, జనవరి 17: అయోధ్యలో ఈనెల 22న జరిగే శ్రీరామ చంద్రుడి ప్రాణ ప్రతిష్ఠాపన కార్యక్రమం దిగ్విజయంగా జరగాలనే సంకల్పంతో వివేకాంద కేంద్రం (దిలుసుఖ్‌నగర్) ఆధ్వర్యంలో సైదాబాద్ ఎస్సీహెచ్ కాలనీ పద్మావతి కల్యాణ మండపం ప్రాంగణంలో శ్రీరాం సప్తాహం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి రోజు సాయంత్రం ఆరున్నర గంటల నుంచి ఏడున్నర గంటల వరకు గంటపాటు హనుమాన్ చాలీసా పరాయణం (3సార్లు), శ్రీరామ జయ రామ జయ జయ రామ మంత్రోచ్చరణ (108) సార్లు, శ్రీరామ భజనలతో సహా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఈనెల 21 వరకు ప్రతి రోజు నిర్వహించటం జరుగుతుందని నిర్వాహకులు వివేకాంద కేంద్రం (దిలుసుఖ్‌నగర్) ప్రతినిధి జి. రామరాజు తెలిపారు.

సైదాబాద్ బ్యాంక్‌కాలనీలో పద్మావతి కల్యాణ మండపంలో జరుగుతున్న శ్రీరాం సప్తాహం కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, కాలనీవాసులు

విద్యుత్ మరమ్మతులు

ఆర్కేపురం, జనవరి 17 : 11కేవీ ఫీడర్ల పరిధిలోని విద్యుత్ తీగల మరమ్మతుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సరూర్‌నగర్ డీఈ కేకే రామకృష్ణ తెలిపారు.

ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు..

గంగ హాస్పిటల్ ఫీడర్ పరిధిలో గంగ హాస్పిటల్, ప్రభత్‌నగర్, మారుతినగర్, గణపతి దేవాలయం, మాధవరెడ్డి కమ్యూనిటీ హాల్ పరిసర ప్రాంతాలు. సిర్సీ ఫీడర్ పరిధిలో గణేశ్‌నగర్ ఫేజ్–1, సాయినాథ్ కాలనీ, ఎల్బీనగర్ ప్రధాన రహదారి పరిసర ప్రాంతాలు. హరిపురి ఫీడర్ పరిధిలో హరిపురి కాలనీ, ఎన్టీఆర్‌నగర్ లాస్ట్ బస్‌స్టాప్, సాయిబాబానగర్, న్యూ హరిపురి కాలనీ పరిసర ప్రాంతాలు. జేబీ కాలనీ పరిధిలో జేబీ కాలనీ, డాక్టర్స్ కాలనీ, క్రాంతి నగర్ పరిసర ప్రాంతాలు. జీఎస్ఐ కాలనీ ఫీడర్ పరిధిలో జూలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 12 నుంచి 2గంటల వరకు..

సిర్సీ ఫీడర్ పరిధిలో హాకీమాబాద్ కాలనీ, సరస్వతినగర్, అమ్మధ్య కాలనీ, రాగాలఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4గంటల వరకు..

జైన్‌మందిర్ ఫీడర్ పరిధిలో జైన్ మందిర్, గురుమందిర్, మారుతినగర్ కమ్యూనిటీహాల్, మారుతినగర్ రోడ్డు నం.2,3,5, బాపు కాంప్లెక్స్, పోస్ట్ ఆఫీస్ పరిసర ప్రాంతాలు. యాదవనగర్ పరిధిలో అల్కాపురి పార్కు, సాయిబాబా దేవాలయం, శారాదాంబ దేవాలయం, అల్కాపురి ఎక్స్ రోడ్డు, యాదవనగర్, ఈస్ట్‌యాదవనగర్ పరిసర ప్రాంతాలు. బ్యాంక్ కాలనీ ఫీడర్ పరిధిలో కాకతీయ కాలనీ, ఎస్‌బీఎస్ కాలనీ, కృష్ణానగర్, దానాపురం పరిసర ప్రాంతాలు. ఇందుఅరణ్య అపార్ట్‌మెంట్స్ ఫీడర్ పరిధిలో ఇందుఅరణ్య అపార్ట్‌మెంట్స్, తిరుమల ఎన్‌క్లేవ్ పరిసర ప్రాంతాలు.

మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు..

విష్ణుథియేటర్ ఫీడర్ పరిధిలో చంద్రపురి కాలనీ, ఎల్‌పీటీ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్లు తెలిపారు.